ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది. 18.03.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ కలిసి న్యూఢిల్లీలో రైసినా డైలాగ్ 2025 సమావేశాన్ని ప్రారంభించారు.
2. భారత్, న్యూజిలాండ్ లు రక్షణ, విద్య, క్రీడలు, ఉద్యానవన అటవీ రంగాలలో ఐదు ఒప్పందాలపై సంతకం చేశాయి.
3. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నిన్న 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు.
4. ఈ నెల 31న ప్రభుత్వ సెలవైనప్పటికి అన్ని బ్యాంకులు పని చేస్తాయి.

---------------------

**EVE. PM - RAISINA DIALOGUE**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ తో కలిసి నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో రైసినా డైలాగ్ 2025ను ప్రారంభించారు. ప్రపంచంలో అత్యంత ఆర్థిక చైతన్యవంతమైన ప్రాంతంలో భారత్, న్యూజిలాండ్ లు భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నానని తన ముఖ్యోపన్యాసంలో లక్సన్ పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ ఆర్థిక వృద్ధిలో ఇండో-పసిఫిక్ ప్రాంతం మూడింట రెండు వంతుల వాటాను కలిగి ఉంటుందని, 2030 నాటికి ప్రపంచంలోని

మధ్యతరగతి వినియోగదారులలో మూడింట రెండు వంతుల మందికి ఈ ప్రాంతం నిలయంగా ఉంటుందని లక్సన్ అన్నారు. ఈ చురుకైన ఆర్థిక భవిష్యత్తుకు భారత్ కేంద్రంగా ఉందని లక్సన్ అన్నారు. రైసినా డైలాగ్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులకు హిందూ మహాసముద్ర ప్రాంతంలోని సమకాలీన వ్యూహాత్మక సవాళ్లపై సమిష్టి దృష్టిని  కేంద్రీకరించడానికి దోహదపడే ఒక వేదికని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 125 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. మంత్రులు, మాజీ దేశాధినేతలు, ప్రభుత్వాధినేతలు, సైనిక కమాండర్లు, పరిశ్రమల నాయకులు, సాంకేతిక నిపుణులు, విద్యావేత్తలు, జర్నలిస్టులు, వ్యూహాత్మక వ్యవహారాల దిగ్గజాలు,  ప్రముఖ మేథో నిపుణులు, యువత పాల్గొంటున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ఈ నెల 19 వరకు కొనసాగుతుంది. ఇలా ఉండగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ తో కలిసి నిన్న ఢిల్లీలోని గురుద్వారా రకబ్ గంజ్ సందర్శించి ప్రార్థనలు చేశారు.

**NSD**

---------------------

**PM**

భారత్, న్యూజిలాండ్ లు రక్షణ, విద్య, క్రీడలు, ఉద్యానవన అటవీ రంగాలలో ఐదు ఒప్పందాలపై సంతకం చేశాయి. అధీకృత ఆర్థిక ఆపరేటర్ పరస్పర గుర్తింపు ఒప్పందాన్ని కూడా ఇరు దేశాలు మార్పిడి చేసుకున్నాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు, నిపుణులు, నైపుణ్యం కలిగిన కార్మికుల రాకపోకలను

సులభతరం చేసే ఏర్పాటుపై చర్చలు ప్రారంభించినట్లు ఇరు దేశాలు ప్రకటించాయి. న్యూజిలాండ్ ఇండో-పసిఫిక్ మహాసముద్రాల కార్యక్రమంలో భాగస్వామి అయింది. విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమిలో సభ్య దేశంగా మారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోది నిన్న న్యూఢిల్లీలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో చర్చలు జరిపారు. ద్వైపాక్షిక సంబంధాలలోని వివిధ అంశాలపై ఇరువురు నేతలు వివరణాత్మక చర్చలు జరిపినట్లు, రక్షణ, భద్రతా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి వ్యవస్థీకృతం చేయడానికి ఇరు దేశాలు నిర్ణయించాయని నరేంద్ర మోది తెలుపుతూ....

**------------- బైట్ మోదీ -------------**

**NSD**

----------------------

**PREZ-NEW ZEALAND PM**

భారత్, న్యూజిలాండ్ మధ్య సన్నిహిత, స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని, ఉమ్మడి విలువల ఆధారంగా ప్రజాస్వామ్యం, చట్టపరమైన పాలన, ప్రజల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. నిన్న సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్ కు ఆయన ప్రతినిధి బృందానికి స్వాగతం పలికిన సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... భారత్-న్యూజిలాండ్ సంబంధాలలో విద్యా మార్పిడి ఒక ముఖ్యమైన అంశంగా ఉందని అన్నారు. సంస్థాగత మార్పిడి, భారతదేశంలో న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు, డ్యూయల్ డిగ్రీల ద్వారా రెండు దేశాల మధ్య విద్యా సహకారాన్ని పెంపొందించడానికి ఉన్న అపారమైన

సామర్థ్యాన్ని రాష్ట్రపతి వివరించారు. భారత్, న్యూజిలాండ్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాల పెరుగుదల, కస్టమ్స్, ఉద్యానవనం, అటవీ, విపత్తు నిర్వహణ, సాంప్రదాయ వైద్య రంగాలలో సహకారం పెరగడం పట్ల రాష్ట్రపతి ముర్ము సంతృప్తి వ్యక్తం చేశారు.

**NSD**

----------------------

**REV RS MANIPUR BUDGET**

రాజ్యసభలో 2025 వినిమయ బిల్లు, మణిపూర్ వినిమయ బిల్లు 2025, మణిపూర్ ఓటు ఆన్ అకౌంట్ వినిమయ బిల్లు తదితర బిల్లులను చర్చకు చేపట్టారు. 2022 మార్చి 31వ తేదీతో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కొన్ని సేవలకు ఖర్చు చేసిన మొత్తాన్ని తీర్చడానికి భారత సంఘటిత నిధి కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి కేటాయింపులు చేయడానికి ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. ఈ బిల్లులపై చర్చను ప్రారంభిస్తూ, కాంగ్రెస్ సభ్యుడు శక్తిసిన్హ్ గోహిల్ మణిపూర్‌కు మద్దతు ఇవ్వడానికి రాజకీయ విభేదాలను పక్కన పెట్టాలని అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ఈశాన్య రాష్ట్రంలో పునరావాసం కోసం మరిన్ని నిధులు కేటాయించాలని కోకారు. బిజెపికి చెందిన డాక్టర్ అజీత్ మాధవరావు గోప్చాడే మాట్లాడుతూ... మణిపూర్ కాలుష్య రహిత రాష్ట్రమని, అక్కడ లభించే ఔషధ మూలికలు ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇస్తాయని అన్నారు. కాగా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని సీపీఐ(ఎం)కి చెందిన బికాష్ రంజన్ భట్టాచార్య పేర్కొన్నారు.

NSD

----------------------

**PM -  TRUTH SOCIAL**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో చేరారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరచుగా ఉపయోగించే మాధ్యమం ట్రూత్ సోషల్‌లో చేరడం తనకు చాలా సంతోషంగా ఉందని నరేంద్ర మోదీ తన పోస్ట్ లో పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఈ వేదికలోని అందరితో సంభాషించడానికి, అర్థవంతమైన సంభాషణల్లో పాల్గొనడానికి తాను ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి అన్నారు. ట్రూత్ సోషల్‌లో తన పాడ్‌కాస్ట్ ను పంచుకున్నందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరొక పోస్ట్ లో నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

NSD

----------------------

**BANKS**

ఈ నెల 31న ప్రభుత్వ సెలవు దినం అయినప్పటికీ, పన్ను చెల్లింపుదారులకు సౌలభ్యం కల్పించడానికి అన్ని బ్యాంకులు పని చేస్తాయని ఆర్బీఐ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్రభుత్వ రసీదులు, చెల్లింపుల అకౌంటింగ్‌ను సులభతరం చేయడానికి, దేశవ్యాప్తంగా ప్రత్యేక క్లియరింగ్ కార్యకలాపాలను నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు రిజర్వ్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది.

NSD

---------------------

**COMMERCE-JITIN PRASADA**

భారత్, యూరోపియన్ యూనియన్ దేశాలకు విశ్వసనీయ భాగస్వామి అని, భారత్, ఆ దేశాలతో పారదర్శక విధానాలు, శక్తివంతమైన ప్రజాస్వామ్యం, దీర్ఘకాలిక సంబంధాలు కలిగి ఉందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద పేర్కొన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఇండియా-యూరప్ వాణిజ్య మార్పిడి కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ఈ మార్పిడి భారత్, యూరోపియన్ యూనియన్ ల మధ్య విస్తృత సంబంధాలకు మార్గం సుగమం చేస్తుందని, వాణిజ్యం, పెట్టుబడి వ్యూహాత్మక సహకారానికి కొత్త మార్గాలను తెరుస్తుందని చెప్పారు. దాదాపు లక్ష 50 వేల స్టార్టప్‌లు, 100 కంటే ఎక్కువ యునికార్న్ లతో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని జితిన్ ప్రసాద పేర్కొన్నారు.

NSD

---------------------

**MAHARASTRA**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ మహల్ ప్రాంతంలో నిన్న సాయంత్రం రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. మత చిహ్నాలను ధ్వంసం చేశారనే పుకార్లు రెండు గ్రూపుల మధ్య ఉద్రిక్తతలకు దారితీశాయి, ఫలితంగా కొంతమంది సంఘ వ్యతిరేక

శక్తులు రాళ్లు రువ్వడం, వాహనాలను తగలబెట్టడం చేశారు. అల్లర్లను నియంత్రించడానికి పోలీసులు రంగంలోకి దిగారు. చిట్నిస్ పార్క్, మహల్ ప్రాంతాలలో మూకలను చెదరగొట్టడానికి టియర్‌గ్యాస్ ప్రయోగించి, లాఠీచార్జ్ చేశారు. సుమారు 15 మంది సంఘ వ్యతిరేక శక్తులను అరెస్టు చేయడానికి పోలీసులు గాలింపు చేపట్టారు. కాగా ప్రజలు పుకార్లను నమ్మవద్దని, శాంతి, సామరస్యాన్ని కాపాడాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ విజ్ఞప్తి చేశారు. మహల్ ప్రాంతంలో శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి 144 సెక్షన్ విధించారు. పరిస్థితిని అదుపులో ఉంచడానికి అదనపు పోలీసు సిబ్బంది, SPRF బృందాన్ని కూడా నియమించారు.

**NSD**

----------------------

**CHHATTISGARH - MAOISTS**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నిన్న 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ మావోయిస్టులకు మొత్తం 29 లక్షల రూపాయల బహుమతిని ప్రకటించినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం కింద ఈ మావోయిస్టులందరికీ ఒక్కొక్కరికి 25 వేల రూపాయల ప్రోత్సాహక మొత్తాన్ని అందించారు. ఇలా ఉండగా లక్ష రూపాయల రివార్డుతో ఉన్న ఒక మావోయిస్టు నిన్న కొండగావ్ జిల్లాలో పోలీసుల ముందు లొంగిపోయాడు. కాగా దంతేవాడ జిల్లాలోని మాలెవాహి ప్రాంతంలో జరిగిన గాలింపు చర్యల్లో CRPF, జిల్లా పోలీసు

దళం సంయుక్త బృందం ఐదు కిలోల IEDని స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు.

**NSD**

---------------------

**PM**

India and New Zealand have signed five agreements in the fields of Defence, Education, Sports, Horticulture, and Forestry. Both sides also exchanged the Authorized Economic Operator Mutual Recognition Agreement. Two countries announced the launch of negotiations on a Free Trade Agreement and negotiations on an arrangement facilitating the mobility of professionals and skilled workers. New Zealand has joined the Indo-Pacific Oceans' Initiative and has become a member of the Coalition for Disaster Resilient Infrastructure.

Prime Minister Narendra Modi held talks with his New Zealand counterpart Christopher Luxon in New Delhi yesterday. The discussions covered various aspects of India-New Zealand relations. In his press statement, Mr Modi said, they had detailed discussions on various aspects of the bilateral relationship, and both sides decided to strengthen and institutionalize the defence and security partnership. He said that, along with joint exercises, training, and port visits, a roadmap will be prepared for mutual cooperation in the defence industry. The Prime Minister said that it had been decided to initiate negotiations on a mutually beneficial Free Trade Agreement between the two countries, which will boost the potential for mutual trade and investment.

**Maharashtra**

In Maharashtra, tensions between two groups broke out last evening

in the Mahal area of Central Nagpur. Rumors about the alleged vandalism of religious symbols led to communal tensions between the two groups, resulting in stone pelting and the burning of vehicles by some antisocial mob. Police forces deployed for controlling the riot used teargas shells and cane-charge to disperse the mob in Chitnis Park and Mahal areas. Cyber teams searched CCTV footage and Police also did the combing operation to arrest about 15 anti social elements involved in violence clashes.

Union Minister Nitin Gadkari and Maharashtra Chief Minister Devendra Fadnavis have appealed the people not to believe in rumors and to maintain peace and harmony. Nagpur Police Commissioner Dr. Ravinder Singal has imposed Section 144 in the Mahal area of Nagpur to restore law and order. Additional police personnel and a team from SPRF have also been deployed to keep the situation under control.

**Banks**

All banks will remain open for transactions on 31st March this year despite it being a public holiday, to provide convenience to taxpayers. In a notification, Reserve Bank said that necessary arrangements have been made to conduct special clearing operations across the country to facilitate the accounting of government receipts and payments in the current financial year itself. Issuing separate instructions to banks, RBI has asked them to keep branches open for over-the-counter transactions on 31st March up to normal working hours.

**GAURAV EP-I 17.03.2025**

**EVE. PM - RAISINA DIALOGUE**

Prime Minister Narendra Modi and his New Zealand counterpart Christopher Luxon jointly inaugurated Raisina Dialogue 2025 in New Delhi this evening.

In his keynote address, Mr Luxon said, India and New Zealand are fortunate to be part of the world's most economically dynamic region. He said, the Indo-Pacific will account for two-thirds of global economic growth in the coming years and by 2030, it will be home to two-thirds of the world's middle-class consumers. Mr Luxon said, India itself is at the heart of this exciting economic future. He said, the second major opportunity is technological change. The New Zealand Prime Minister said, New Zealand and India are on the cusp of a transformation in their economies and societies. He said, Raisina Dialogue is a forum that provides an annual

opportunity for thought leaders from across the world to focus their collective minds on the contemporary strategic challenges being navigated right in the Indian Ocean.

The theme this year's Raisina Dialogue is "Kālachakra - People, Peace and Planet”. During the event, decision makers and thought leaders of the world will engage each other across conversations in various formats, over six thematic pillars. The event is witnessing participation of representatives from about 125 countries. The participants include Ministers, former Heads of State and Heads of Government, Military Commanders, Captains of Industry, Technology Leaders, Academics, Journalists, Scholars on Strategic Affairs, Experts from leading Think Tanks, and Youth. The Raisina Dialogue is India’s premier conference on geopolitics and geoeconomics committed to addressing the most challenging issues facing the global community. The three day event will continue till 19th March.

**<><>ANUPAM/1905**

**GAURAV EP-I 17.03.2025**

**PREZ-NEW ZEALAND PM**

President Droupadi Murmu has said that India and New Zealand have close and friendly relations, based on shared values rooted in democracy, the rule of law, and strong people-to-people ties. Welcoming Prime Minister Christopher Luxon and his delegation at Rashtrapati Bhavan this evening, the President said that educational exchange is an important aspect of India-New Zealand relations. She highlighted the immense potential for enhancing educational cooperation between the two countries through institutional exchanges, the setting up of campuses by New Zealand universities in India, and dual degrees. President Murmu expressed satisfaction about the growth of bilateral trade and economic relations between India and New Zealand, including new opportunities for cooperation in the areas of customs, horticulture, forestry, disaster management, and traditional medicine. She appreciated the significant contribution of the talented and hardworking Indian community to the progress of New Zealand. The President recalled fond memories of her State Visit to New Zealand in August last year and said that the natural beauty of New Zealand and the cultural diversity of its people left an indelible mark on her mind. The two leaders agreed that the historic State

Visit of the President to New Zealand in August last year and the significant outcomes announced today during Prime Minister Luxon's visit will impart positive momentum to the India-New Zealand partnership.

**<><>ANUPAM/1858 HRS**

**GAURAV :: KAVITA EPP**
**17.03.2025**
**REV RS MANIPUR BUDGET**

Rajya Sabha has taken up the Appropriation Bill 2025, Appropriation Bill (No. 2) 2025, the Manipur Appropriation Bill 2025 and the Manipur Appropriation (Vote on Account) Bill 2025 for consideration and return. **The Appropriation Bill, 2025 seeks to provide for the authorisation of appropriation of money out of the Consolidated Fund of India to meet the amount spent on certain services during the financial year ended on the 31st day of March, 2022, in excess of the amounts granted for those services and for that year.**

**The Appropriation (No. 2) Bill, 2025 seeks to authorise payment and appropriation of certain further sums from the Consolidated Fund of India for the services of 2024-25. The Manipur Appropriation (Vote on Account) Bill, 2025 provides for the withdrawal of certain sums from the Consolidated Fund of Manipur for the services of a part of 2025-26. The Manipur Appropriation Bill, 2025 seeks to authorise payment and appropriation of certain further sums from the Consolidated Fund of Manipur for the services of 2024-25.**

Initiating the discussion, Shaktisinh Gohil of Congress said political differences must be set aside to ensure support to Manipur. He said that 60 thousand people have been displaced in the state. He said more funds should be allocated for relocation and rehabilitation in the north-eastern state.

BJP's Dr Ajeet Madhavrao Gopchade said Manipur is a pollution free state and the medicinal herbs found there can give a boost to the economy. He said the Narendra Modi government wants to take the handicraft and local products found in Manipur to the rest of the world.

CPI(M)'s Bikash Ranjan Bhattacharyya claimed that imposition of President's rule in Manipur is not good for democracy. He said the culture

of fraternity must be inculcated to bring back normalcy in Manipur.

Sushmita Dev of Trinamool Congress alleged that Manipur suffered despite having a double engine government.

**AAP's Sanjay Singh said thousands of people have been displaced in Manipur and criticised Centre for not allocating more funds in the budget. He said Centre should give more support to the people of the state.**

**Sulata Deo of BJD said Manipur is an important and sensitive state which cannot be ignored. She said Manipur is strategically important as it is connected via land to countries like Myanmar.**

**RJD's Manoj Kumar Jha stressed that it is necessary for peace to prevail in Manipur for the development of the state.**

The discussion is underway.

**<>SUPARNA/ANAND/1909 HRS**

**GAURAV :: KAVITA EP-I**
**17.03.2025**
**CHHATTISGARH - MAOISTS**

In Chhattisgarh, nineteen Maoists surrendered today in Bijapur district. District Superintendent of Police Jitendra Kumar Yadav said that a total reward of twenty-nine lakh rupees was announced for these Maoists. All these Maoists have been given an incentive amount of twenty-five thousand rupees each under the rehabilitation policy of the state government.

**Byte - SP (Audio file is attached)**

Meanwhile, a Maoist carrying a reward of one lakh rupees surrendered before the police in Kondagaon district today. Besides, a joint team of CRPF and district police force recovered a five-kg IED during a search operation in the Malevahi area of Dantewada district. The IED was deactivated on the spot.

**<>VIKALP SHUKLA/**
**RAIPUR/MAIL/ 1948HRS**

**GAURAV EP-I**
**17.03.2025**
**COMMERCE-JITIN PRASADA**

Minister of State for Commerce and Industry, Jitin Prasada, has stated that India is a trusted partner for most European Union countries, citing its transparent policies, vibrant democracy, and long-standing relationships. Addressing the India-Europe Business Exchange Programme in New Delhi today, the Minister emphasized that this exchange will pave the way for greater synergies between India and the European Union, unlocking new avenues for trade, investment, and strategic cooperation.
The Minister highlighted that India and Europe have the potential to create a 21st-century trade framework that supports economic resilience, sustainability, and digital transformation. The Minister further noted that India boasts the third-largest startup ecosystem in the world, with nearly 1,50,000 startups and over 100 unicorns.

**<><>BHANU/1954 HRS**

**GAURAV::KAVITA EP-I**
**17.03.2025**
**PM - GURUDWARA**

Prime Minister Narendra Modi and Prime Minister of New Zealand Christopher Luxon today offered prayers at the Gurudwara Rakab Ganj in the national capital.

**<>ANUPAM MISHRA/2030 HRS**

**GAURAV::KAVITA EP-I**
**17.03.2025**
**PM - TRUTH SOCIAL**

Prime Minister Narendra Modi has joined the social media platform Truth Social. This is a medium that is frequently used by US President Donald Trump. In his post, Mr. Modi said he is delighted to be on Truth Social. The Prime Minister said he is looking forward to interacting with all

the passionate voices on the platform and engaging in meaningful conversations in the times to come. In another post, Mr. Modi thanked US President Donald Trump for sharing his podcast on Truth Social. The Prime Minister said he has covered a wide range of topics, including his life journey, India's civilizational outlook, global issues, and more. Earlier in the day, President Trump had posted PM Modi's podcast with Lex Fridman on his Truth Social platform.

**<>ANUPAM MISHRA/2034 HRS**